



తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






సంపుటి :04 సంచిక : 368 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ ఆగస్టు 08 శనివారం 2025

## వార్షిక సదస్సుకు
# పుతిన్‌కు మోదీ ఆహ్వానం

**రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోదీ ఫోన్ సంభాషణ**

**అమెరికా ఆంక్షల నేపథ్యంలో చర్చలకు ప్రాధాన్యం**

**ఉక్రెయిన్ సంక్షోభంపై చర్చించిన ఇరువురు నేతలు**

**శాంతియుత చర్చలే పరిష్కారమని భారత్ స్పష్టీకరణ**

**ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై దృష్టి**



రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధించిన కీలక తరుణంలో, ప్రధాని నరేంద్ర మోదీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్‌లో సంభాషించారు. ఈ పరిణామం అంతర్జాతీయ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇరువురు దేశాధినేతల మధ్య జరిగిన ఈ సంభాషణలో పలు వ్యూహాత్మక అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సంభాషణ సందర్భంగా, ఉక్రెయిన్‌లో నెలకొన్న తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించినట్లు తెలిసింది. అయితే, ఈ సంక్షోభానికి శాంతియుత చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమవుతుందని భారత్ తన స్థిరమైన వైఖరిని మరోసారి పునరుద్ఘాటించింది. వివాద పరిష్కారానికి హింస మార్గం కాదని భారత్ మొదటి నుంచి చెబుతున్న విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లే మార్గాలపై కూడా ఇరువురు నేతలు చర్చించుకున్నారు. భారత్-రష్యాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసేందుకు కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు. ఈ క్రమంలో, ఈ ఏడాది చివర్లో జరగనున్న 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో పాల్గొనేందుకు భారత్‌కు రావాల్సిందిగా అధ్యక్షుడు పుతిన్‌ను ప్రధాని మోదీ సాదరంగా ఆహ్వానించారు.

## ఆధారాలు చూపించు, లేదంటే
# క్షమాపణ చెప్పు:
## బండి సంజయ్ పై కేటీఆర్ ఫైర్



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై చేసిన ఆరోపణలను 48 గంటల్లోగా వెనక్కి తీసుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బండి సంజయ్‌పై పరువునష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తానని కేటీఆర్ గట్టిగా హెచ్చరించారు. ఈ మేరకు త్వరలోనే ఆయనకు అధికారికంగా లీగల్ నోటీసులు పంపనున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాజకీయ లబ్ధి కోసమే తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సంబంధించి ఒక్కటంటే ఒక్క ఆధారం ఉన్నా బయటపెట్టాలని సవాల్ విసిరారు. కేవలం తన ఢిల్లీ బాస్‌లను మెప్పించడం కోసమే బండి సంజయ్ ఇలాంటి వీధి డ్రామాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ తీరుపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న వ్యక్తికి ఇంటెలిజెన్స్ పనితీరుపై కనీస అవగాహన అటుంచి, సాధారణ పరిజ్ఞానం కూడా లేదు. ఆయన వ్యాఖ్యలు హద్దులు మీరుతున్నాయి" అని విమర్శించారు. "ఢిల్లీ బాస్‌ల చెప్పులు మోసినంత సులభం కాదు బాధ్యతాయుతమైన మంత్రి పదవిని నిర్వహించడం," అంటూ ఎద్దేవా చేశారు. బండి సంజయ్ చేస్తున్న అసత్య ప్రచారాలు ఆయన స్థాయిని మరింత దిగజార్చుతున్నాయని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.

## కూటమి నేతలంతా కలిసి
# పులివెందులను గెలుచుకురండి:

**-ఏపీ రాజకీయాలను హీటెక్కిస్తున్న పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక**
**40 మంది కూటమి నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్**
**జగన్ చేయని విధంగా పులివెందులను అభివృద్ధి చేద్దామన్న చంద్రబాబు**



పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికను ఇటు అధికారంలోని కూటమి పార్టీలు, అటు వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. టీడీపీ అభ్యర్థిగా బీటెక్ రవి భార్య మారెడ్డి లతారెడ్డి, వైసీపీ అభ్యర్థిగా తుమ్మల హేమంత్ రెడ్డి ఎన్నికల బరిలోకి దిగారు. ఇరు పక్షాలకు చెందిన కీలక నేతలు పులివెందులలో మకాం వేసి హోరాహోరీగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నేతలకు కీలక సూచన చేశారు. కూటమి నేతలంతా కలిసి ఒక సంకల్పంతో పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని చెప్పారు. పులివెందుల అభివృద్ధిపై తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి కూటమికి చెందిన 40 మంది నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మేరకు నేతలకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో పులివెందుల టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవి, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు.

లలగత టీడీపీ హయాంలోనే పులివెందులకు కృష్ణా జలాలు అందించి పంటలను కాపాడామని చంద్రబాబు తెలిపారు. ఇప్పుడు పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని... జగన్ కూడా చేయని విధంగా పులివెందులను అభివృద్ధి చేద్దామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## ఈసీకి రాహుల్ గాంధీ
# వార్నింగ్



## ఓటు హక్కుపై మీరు దాడి చేస్తే... మీపై మేం దాడి చేస్తాం:

భారత రాజ్యాంగం ప్రసాదించిన 'ఒక వ్యక్తి, ఒక ఓటు' హక్కుపై దాడి చేస్తే, ఎన్నికల కమిషన్ (ఈసీ)పై తాము కూడా దాడి చేస్తామని, కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో నిర్వహించిన నిరసన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇది కేవలం తన గొంతు కాదని, యావత్ హిందుస్థాన్ గొంతుక అని స్పష్టం చేశారు. ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి అఫిడవిట్ కోరారని, కానీ తాను ఇప్పటికే లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశానని రాహుల్ గుర్తుచేశారు. "రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు'. ఈసీ అధికారులు దానిపైనే దాడి చేస్తున్నారు. అంటే మీరు పేదలపై దాడి చేస్తున్నారు. ఎన్నికల్లో మోసం చేసి సులభంగా తప్పించుకోవచ్చని అనుకుంటే పొరపాటే. సమయం పట్టొచ్చు, కానీ మిమ్మల్ని ఒక్కొక్కరిగా పట్టుకుంటాం" అని రాహుల్ హెచ్చరించారు.

బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గంలోని కేవలం ఒక్క మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌పై తాము దృష్టి సారించామని, అక్కడే బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. "మహాదేవపురలో మొత్తం 6.5 లక్షల ఓటర్లు ఉంటే, అందులో 1.25 లక్షల ఓట్లను దొంగిలించారు. అంటే ప్రతి ఆరుగురిలో ఒక ఓటును తారుమారు చేశారు" అని ఆయన వివరించారు.

ఈ మోసం ఐదు ప్రధాన పద్ధతుల్లో జరిగిందని రాహుల్ ఆరోపించారు.

1. సుమారు 12,000 మంది నకిలీ ఓటర్లు ఐదారు పోలింగ్ బూత్‌లలో ఓటు వేశారు.
2. దాదాపు 40,000 ఓట్లను నకిలీ ఐడీలతో నమోదు చేశారు.
3. ఒకే ఇంటి చిరునామాపై వందల ఓట్లు నమోదు చేశారు. ఒక బీజేపీ నేత ఇంట్లో 40 మంది ఓటర్లు ఉన్నట్లు చూపగా, తాము వెళ్లి చూస్తే అక్కడ ఎవరూ లేరని తెలిపారు.
4. దాదాపు 4,000 మంది ఓటర్లకు ఫొటోలు లేవని, ఉన్నా అవి అస్పష్టంగా ఉన్నాయని చెప్పారు.
5. ఫారం 6 ద్వారా కొత్తగా చేర్చిన 34,000 ఓట్లలో చాలా మంది 89 నుంచి 95 ఏళ్ల మధ్య వయసు వారే ఉండటం అనుమానాలకు తావిస్తోందని అన్నారు.

ఎన్నికల కమిషన్ రాజ్యాంగం కోసం పనిచేయాలి కానీ, బీజేపీ కోసం కాదని రాహుల్ గాంధీ హితవు పలికారు. దేశవ్యాప్త ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, పోలింగ్ వీడియో రికార్డింగ్‌లను విడుదల చేస్తే, ఈ మోసం కేవలం కర్ణాటకకే పరిమితం కాలేదని, దేశవ్యాప్తంగా జరిగిందని నిరూపిస్తామని ఆయన సవాల్ విసిరారు. ఈ పోరాటంలో తాను ఒంటరి కాదని, దేశంలోని ప్రతిపక్షాలన్నీ ఇదే ప్రశ్నను లేవనెత్తుతున్నాయని, ఈసీ వెంటనే డేటాను విడుదల చేయాలని రాహుల్ డిమాండ్ చేశారు.

## జాతీయ విద్యా విధానానికి స్వస్తి...
## ద్విభాషా విధానాన్ని ప్రకటించిన స్టాలిన్




జాతీయ విద్యా విధానానికి తమిళనాడు సీఎం స్టాలిన్ స్వస్తి పలికారు. జాతీయ విద్యా విధానంలోని త్రిభాషా విధానానికి పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. ద్విభాషా విద్యా విధానాన్ని స్టాలిన్ ప్రకటించారు. ఈ మేరకు తమిళనాడు రాష్ట్ర విద్యా విధానాన్ని స్టాలిన్ ఆవిష్కరించారు. ఈ విధానం కేంద్ర జాతీయ విద్యా విధానానికి నిర్ణయాత్మక విరామంలాంటిదని సీఎం పేర్కొన్నారు. రాష్ట్ర విద్యా విధానంలో సైన్స్, ఏఐ, ఇంగ్లీష్ లకు పెద్దపీట వేశారు. 11, 12 తరగతుల మార్కుల ఆధారంగా యూజీ అడ్మిషన్లు ఉంటాయని తెలిపారు. తమిళనాడు విద్యా శాఖ మంత్రి అన్బిల్ మహేశ్ మాట్లాడుతూ... 10వ తరగతి వరకు రాష్ట్ర బోర్డు, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ సహా అన్ని బోర్డులలో విద్యార్థులు తమిళం చదువుతారని చెప్పారు. మరోవైపు మాజీ గవర్నర్, బీజేపీ నాయకురాలు తమిళిసై సౌందరరాజన్ తమిళనాడు విద్యా విధానాన్ని తప్పుబట్టారు. ఇది రాష్ట్ర అహంకార విధానమని చెప్పారు. స్టాలిన్ ప్రభుత్వం విద్యను కుదించాలని కోరుకుంటోందని అన్నారు.



# ఐశ్వర్యాన్ని ఆశించరు అభిమానాన్ని మాత్రమే కోరుకుంటారు

**- పల్నాడు జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు, ఐ.పి.ఎస్..**

అక్షర విజేత పల్నాడు జిల్లా
పల్నాడు జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు ఐపీఎస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (%ూ+=ూ%) ద్వారా వచ్చిన ఫిర్యాదులపై

ముఖ్యంగా మహిళలు, వృద్ధులు వంటి బలహీన వర్గాల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మరియు వారికి న్యాయం చేకూర్చాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.ఎస్పీ ఆదేశాల ప్రకారం ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా అందిన వృద్ధుల ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించారు. బాధిత వృద్ధుల వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించారు. వృద్ధులు ఎవరి ద్వారా అయితే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తెలుసుకొని



సవివరంగా విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హామీ ఇచ్చారు. వృద్ధులకు భరోసా కల్పిస్తూ భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా కృషి చేస్తామని పోలీసు అధికారులు తెలిపారు. ఈ వినూత్న విధానం వృద్ధుల



లో భద్రత భావాన్ని పెంచి, పోలీసులపై నమ్మకాన్ని మరింత బలపడుతుంది అని తెలిపారు.జులై4..2025 వ తేదీ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నందు మొత్తం 25 వృద్ధుల ఫిర్యాదులు అందగా వాటిలో 19 ఫిర్యాదులు పరిష్కారం కాగా 06 ఫిర్యాదులు విచారణలో ఉన్నట్లు తెలిపారు



# పోలీసులు మెరుపు దాడితో ఆత్రేయపురం మండలం ఉలుకుబడింది

**ఆత్రేయపురంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు - రికార్డు లేని ఇరవై వాహనాలు స్వాధీనం**

**-20 లీటర్ల సారాతో మహిళ అరెస్టు**

అక్షర విజేత ఆత్రేయపురం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం రాజవరం,పేరవరం గ్రామాల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణారావు ఆదేశాల మేరకు కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్ ఆధ్వర్యంలో రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ 25 మంది పోలీసులతో శుక్రవారం తెల్లవారుజామున 5 గంటల నుంచి ఈ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో రికార్డు లేని 20 వాహనాలను స్వాధీన పరుచుకున్నారు. వాటికి సక్రమంగా ఉన్న రికార్డు చూపిస్తే తిరిగి ఇస్తామని లేదంటే బ్రేక్ ఇన్స్పెక్టర్ కు అప్పగిస్తామని ఈ సందర్భంగా సిఐ విద్యాసాగర్ తెలిపారు. అలాగే రాజువరంలో ఓ మహిళ 20 లీటర్ల సారా 400 లీటర్ల బెల్లపూట కలిగి ఉండటంతో ఆమెను అరెస్ట్ చేసి డ్రమ్ములు,గ్యాస్ స్టౌవ్ లను స్వాధీనం చేసుకున్నారు. మారుమూల గ్రామాల్లో సారాయి, గంజాయి వంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగే అవకాశాలు ఉన్నందున ఇటువంటి ఆకస్మిక తనిఖీలను పోలీసులు చేపడుతుంటారు.ఈ తనిఖీలలో ఆత్రేయపురం, కొత్తపేట, ఆలమూరు ఎస్సైలు రాము, సురేంద్ర, నరేష్ లతో పాటు ఎఎస్సైలు,హెచ్‌సిలు,కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# కాకరపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం 14వ వార్షికోత్సవ వేడుకలు....

**-ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వరావు.**



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం, కాకరాపల్లి గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని ప్రతిష్టించి నేటితో 13 సంవత్సరములు నిండి 14 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ చైర్మన్ వాసం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం పంచామృతాభిషేకములు, సహస్ర లలిత కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన జరిగినది. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ అమ్మవారిని ప్రతిష్టించి నేటితో 13 సంవత్సరంలు నిండి 14వ సంవత్సరంలోనికి రావడం జరిగిందని ఈ 13 సంవత్సరముల కాలంలో మా గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పిల్లలు పాపలతో మరియు పాడిపంటలతో సుభిక్షంగా ఉన్నారని, ఈ సంవత్సరం శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారని తెలియజేశారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు గ్రామ ప్రజలు, భక్తులు, పెద్దలు అందరి సహకారంతో నిర్వహించామని ఈ సందర్భంగా మీడియాకు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామినీడి కృష్ణార్జునుడు, వాసం ఏడుకొండలు, వాసం చక్రం ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

**- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



అక్షర విజేత జీలుగుమిల్లి:
ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 9, శనివారం న కే.ఆర్.పురం ఐటీడీఏ పరిధిలో నిర్వహించనున్న "ఆదివాసి పండుగ"ను విజయవంతం చేయాలని పోలవరం శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:"గిరిజనుల జీవనశైలి, వారి సంస్కృతి, ఆచారాలను ప్రతిబింబించే ఈ పండుగను అత్యంత భవ్యంగా నిర్వహించాలని కోరుతున్నాం. ఇది ఆదివాసీ హక్కులను గుర్తుచేసే గొప్ప వేదిక. నియోజకవర్గంలోని ప్రతి గిరిజన కుటుంబం నుండి కనీసం ఒకరు కార్యక్రమానికి హాజరయ్యేలా ఏర్పాట్లు చేయాలి. రవాణా, భద్రత, తాగునీరు, శౌచాలయాలు, వైద్యం వంటి మౌలిక వసతులు అన్ని సులభంగా అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను సూచించాను" అని తెలిపారు.కార్యక్రమానికి మంత్రి, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నేతలు, అధికారులు హాజరయ్యే అవకాశముందని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్క శాఖ సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి అర్భుదాలు లేకుండా వేడుకలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతేకాక, గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకంగా స్కాలర్‌షిప్పు, హాస్టళ్లు, ప్రత్యేక పాఠశాలల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గారు వివరించారు. ఆదివాసీల అభివృద్ధే మనకు ప్రాధాన్యమని ఆయన పేర్కొన్నారు.



## నూతన వధూవరులనుస్వామి వ్రతకల్ప లను ఆశీర్వాదించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత తుబాడు
చిలకలూరిపేట నియోజకవర్గం, నాదెండ్ల మండలం, తుబాడు గ్రామానికి చెందిన చెన్నుపాటి శ్రీనివాసరావు కుమారుని సత్యనారాయణ స్వామి వ్రతకల్ప కార్యక్రమానికి హాజరై, ఆ నూతన వధూవరులను ఆశీర్వాదించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు , బండారుపల్లి సత్యం , జవ్వాజి మదన్ , నల్లమోతు హరిబాబు మరియు మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు...



## బీసీ నాగరాజ్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం



అక్షర విజేత : కుప్పం నియోజకవర్గంలో, బిసిఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్ గత 25 సంవత్సరాలుగా అహర్నిశలుగా శ్రమిస్తూ వేలాదిమంది విద్యార్థులకు విద్యను అందిస్తూ విద్యార్థుల జీవితాలను వెలుగులోకి తీసుకువచ్చిన బీసీ నాగరాజ్ కు దేమ్స్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్యారిస్ గౌరవ డాక్టరేట్ ను శుక్రవారం అందించింది. డాక్టరేట్ ను అందించడం పట్ల కుప్పం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కోడూరి శివ శంకరరావునుపరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

అక్షర విజేత తు బాడు
చిలకలూరిపేట నియోజకవర్గం, నాదెండ్ల మండలం, తుబాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, యూనిట్ ఇంచార్జ్ కోడూరి శివ శంకరరావు అనారోగ్య నిమిత్తం, వారింటికి వెళ్లి వారిని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ..



## గవరపేట శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యునిగా దాసరి నాగరాజు......



అక్షర విజేత కోటనందూరు.కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం
తుని పట్టణం గవరపేట శివాలయం ట్రస్ట్ బోర్డ్ నూతన పాలకమండలి సభ్యునిగా అవకాశం కల్పించిన మాజీ మంత్రివర్యులు యనమల రామకృష్ణుడు , స్థానిక శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ యనమల దివ్య కు కృతజ్ఞతలు .ఈ సందర్భంగా దాసరి నాగరాజు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా శివాలయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానన్నారు. అలాగే పార్టీ బలోపేతానికి తోడ్పడతానన్నారు. ఈ పదవితో నాపై మరింత బాధ్యత పెట్టిన పార్టీకి ఎప్పుడూ రుణపడి ఉంటాను అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# అమూల్యమైన సేవలకు ఆపన్న హస్తం



అక్షర విజేత పల్నాడు జిల్లా
అనారోగ్యంతో మరణించిన హోంగార్డు కుటుంబానికి అండగా నిలిచిన హోంగార్డులను అభినందించిన పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ జె వి సంతోష్ తోటి సహోద్యోగుల కుటుంబాలకు సహాయం చేయడానికి మరణించిన హోంగార్డు కి ఒక్కరోజు వేతనం అందించిన పల్నాడు జిల్లా హోంగార్డులు. అభినందించిన అడ్మిన్ ఎస్పీ జె వి సంతోష్ నకరికల్లు పీఎస్ నందు విధులు నిర్వర్తిస్తూ మార్చి 28.2025 వ తేదీన హెచ్ జి 913 ఎస్ కె. మొహమ్మద్ షరీఫ్ హార్ట్ ఎటాక్ వలన మరణించడం జరిగింది అందుకు గాను ఎస్ కె.మొహమ్మద్ షరీఫ్ కుటుంబానికి హోంగార్డు లు అందరూ వారి ఒక రోజు వేతనం మొత్తం రూ. 5,00,000/- సాయం చేసారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో రూ. 5,00,000/- చెక్కును జిల్లా అదనపు ఎస్.పి జె వి.సంతోష్ చేతుల మీదుగా షరీఫ్ భార్య అయిన నూర్జహాన్ బేగం గారికి అందచేశారు. సాటి హోంగార్డ్ లకు సాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన పల్నాడు జిల్లా హోమ్ గార్డులను అదనపు ఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జె వి సంతోష్ తో పాటు హోంగార్డు ఆర్.ఐ ఎస్ కృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా జననేత తోట నగేష్ జన్మదినోత్సవ వేడుకలు

### పట్టణంలో గల బృందావనంలో ఆయన స్వగృహం వద్ద పుట్టినరోజు కేక్ కట్ చేసి అభినందనలు తెలిపిన జననేత తోట

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
అశేష అభిమానగణం వెల్లువెత్తిన ఆత్మీయ అనురాగం, ప్రేమానురాగాలు ఆనందోత్సాహాల నడుమ అభిమాన జననేత,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.పట్టణంలో గల బృందావనంలో ఆయన స్వగృహం వద్ద జరిగిన ఈ వేడుకల్లో బందుగణం, ఆత్మీయ అభిమానులు, హితులు,సన్నిహితులు స్నేహితుల ఆనందోత్సాహాలు, కేరింతల సవ్వడిలో అభిమాన నేత తోట నగేష్ తన పుట్టినరోజు కేక్ కట్ చేసి అభిమానులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన బందుగణం, ఆత్మీయ అభిమానులు సహా అన్ని వర్గాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపార,విద్యావేత్తలు, పట్టణవాసులు పలువురు జననేత తోట నగేష్ కు పుష్పగుచ్చాలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానంగా అసెంబ్లీ నియోజకవర్గంలోని కోటవురట్ల, ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాలు సహా ఇతర జిల్లాలు,ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విచ్చేసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు అభిమానులు, స్నేహితులు పలువురు అభిమాన జననేత తోట నగేష్ కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అన్ని వర్గాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, బందుగణం,ఆత్మీయ అభిమానులు స్నేహితులు అభిమాన నేత నగేష్ శభాభినందనలు తెలియజేశారు.
ఈ సందర్భంగా జననేత తోట నగేష్
ఇక్కడి శ్రీ దుర్గాలమ్మ చెట్టు వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పట్టణ



వాసులు సహా తోట అభిమానసేన అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ నుంచి అధిక సంఖ్యలో అభిమానులు, శ్రేయోభిలాషులు పలువురు పాల్గొన్నారు

# బ్యాంకుల భద్రత రక్షణ అంశాలపై బ్యాంకర్లతో సమావేశం నిర్వహించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్

అక్షర విజేత పల్నాడు జిల్లా
ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు పలనాడు జిల్లా ఎస్పీ కంచి. శ్రీనివాసరావు ఐపిఎస్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు. జిల్లాలోని బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం,నేరాలను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ స్థానిక బ్యాంక్ మేనేజర్లు, సెక్యూరిటీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...
ఈ కార్యక్రమం నందు ఎస్పీ ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల వినియోగం, సెక్యూరిటీ గార్డ్స్ పనితీరు,అలారం సిస్టమ్స్ డబల్ లాక్ విధానం వంటి సాంకేతిక భద్రత చర్యలు,అత్యవసర పరిస్థితులలో తీసుకోవలసిన చర్యలపై, వివరంగా చర్చించి పలు సూచనలు అందించారు.
బ్యాంకు ప్రాంగణంలో రాత్రి పూట లైటింగ్ సౌకర్యం, సెక్యూరిటీ గార్డుల పహారా విధులు, నగదు రవాణా సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.
అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసు కంట్రోల్






రూమ్‌కు సమాచారం అందించాలని, ప్రజల భద్రత కోసం బ్యాంకు–పోలీసుల మధ్య సమన్వయం నిరంతరం కొనసాగాలని ఎస్పీ పేర్కొన్నారు.
జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై చర్చించడం జరిగింది.
ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ కాల్స్, కృత్రిమ వెబ్‌సైట్ల ద్వారా జరుగుతున్న మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యవసరమని చెప్పారు.

బ్యాంకు ఖాతాదారుల డేటా భద్రత, ఓటిపి/పాస్‌వర్డ్ రహస్యత, అనుమానాస్పద లావాదేవీలను వెంటనే గుర్తించి పోలీసులకు సమాచారం అందించడం పై చర్చించారు.
సైబర్ నేరాలకు సంబంధించి ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ 1930 గురించి, సోషల్ మీడియా అవగాహన ప్రచారాలపై కూడా నిర్ణయాలు తీసుకున్నారు.
సమావేశంలో బ్యాంకు ప్రతినిధులు తమ సమస్యలు, భద్రతా అవసరాలను వివరించగా, పోలీసు అధికారులు చట్టపరంగా వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడ్మిన్ ఎస్పీ జె వి.సంతోష్
యూనియన్ బ్యాంక్ ఎల్ డీ ఎం కె. రాంప్రసాద్ ,వివిధ బ్యాంక్ ల మేనేజర్లు,
సెక్యూరిటీ అధికారులు మరియు ఎస్ బి– 2 సీఐ పి.శరత్ బాబు , జిల్లా సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాయకరావుపేటలోజి జననేత తోట నగేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ వర్గాల ప్రతినిధులు

### బృందావనంలో ఆయన స్వగృహం వద్ద జరిగిన జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అన్ని వర్గాల ప్రతినిధులు సహా అభిమాన గణం

### పుట్టినరోజు కేక్ కట్ చేసి అభిమానులకు అభినందనలు తెలిపిన జననేత తోట నగేష్

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
పట్టణంలోని బృందావనంలో శుక్రవారం జరిగిన అభిమాన జననేత, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, జనసేన సీనియర్ నాయకులు తోట నగేష్ జన్మదినోత్సవ వేడుకల్లో రాజకీయాలు కచ్చితంగా అన్ని వర్గాల ప్రజా ప్రతినిధులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని అభిమానుల నేత తోటకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
అభిమానుల వెల్లువెత్తిన ఆత్మీయ అనురాగం,ఆప్యాయత ఆనందోత్సాహాల నడుమ అభిమాన జననేత,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ జన్మదినోత్సవ వేడుకలు
బృందావనంలోని ఆయన స్వగృహం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అభిమాన నేత తోట నగేష్ కు రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలోని అభిమాములు అధిక సంఖ్యలో తరలివచ్చి అభిమాన నేత నగేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు
జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొప్పిశెట్టి వెంకటేష్, ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం కాశీ నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవవరపు సత్యనారాయణ, నక్కపల్లి,వేంపాడు
పిఎసిఎస్ చైర్పర్సన్ లు కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాసరావు,
టిడిపి సీనియర్ నాయకులు కూరందాసు నూకరాజు, పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్. రాయవరం, కోటవురట్ల మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్, గింజాల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, హిట్ల లింగం నాయుడు, పాయకరావుపేట సర్పంచ్ ఉషశ్రీ ప్రసాద్,
టిడిపి పట్టణ అధ్యక్షులు వరహాలు బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,టిడిపి సీనియర్ నాయకులు
గొర్రెల రాజు బాబు, మజ్జూరి నారాయణరావు, విలియం కేరి సహా పలు మండలాల నుంచి టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా జనసేన




పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు సహా నాలుగు మండలాల నుంచి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని అభిమాన నేత నగేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
కాగా వైఎస్ఆర్సిపి నుంచి ఆ పార్టీ
జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయి బాబా, పాయకరావుపేట ఉప సర్పంచ్ జాబితా భవాని శ్రీనివాస్, అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ దోమాడ సుందర్రావు, పంచాయతీ సభ్యులు జగతా శ్రీనివాస్ సహా
నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి అతి సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి నుంచి జిల్లా కార్యవర్గ సభ్యులు, నక్కపల్లి పిఎసిఎస్ డైరెక్టర్ కోసూరి శ్రీనివాసరావు సహా నియోజవర్గంలోని నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
కాంగ్రెస్ పార్టీ నుంచి రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన





కార్యదర్శి జగత శ్రీనివాస్ సహా ఆ పార్టీ ప్రతినిధులు పలువురు అభిమాన నేత నగేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అసెంబ్లీ నియోజకవర్గ కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగార్జున సహా ఆ సంఘం తరపున నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో అభిమానులు నగేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో అభిమాన నేత నగేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో అధికారులు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ప్రాంతాల నుంచి విచ్చేసిన బందుగణం
అభిమానులు, పట్టణవాసులు పలువురు ఉన్నారు.





# జిఐఎస్ సర్వేకు పుర ప్రజలు సహకరించాలనీ రెవిన్యూ ఆఫీసర్ పి సుబ్బారావు విజ్ఞప్తి

### - జి.ఐ.ఎస్ సర్వే పై సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం


అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట స్థానిక పురపాలక సంఘంలో శుక్రవారం నాడు సచివాలయ సిబ్బంది తో జి.ఐ.ఎస్.సర్వే పై రెవిన్యూ ఆఫీసర్ పి.సుబ్బారావు. సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జి.ఐ.ఎస్.సర్వే కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యాలను ఉద్దేశాలను సచివాలయ సిబ్బంది కి వివరించారు. రాష్ట్రంలోని ప్రతి పౌరునికి ప్రభుత్వ సేవలను చేరువ చేయడం,పారదర్శకతను పెంపొందించడం, మరియు పరిపాలనను మెరుగుపరచడం లాంటి ప్రభుత్వ మార్గ దర్శకాలను అనుసరించి ప్రతి ఒక్క సచివాలయం పరిధిలో సరైన పన్ను విధించడానికి డోర్ టూ డోర్ జి.ఐ.ఎస్. సర్వే కార్యక్రమాన్ని త్వర్తిగతిని పూర్తి చేసి ఆన్ లైన్లో నమోదు చేయాలని కోరారు.

**జి ఐ ఎస్ సర్వేకు ప్రజలు సహకరించాలి**

పట్టణ వాసులకు మెరుగైన సేవలు అందించేందుకు సరైన పన్ను విధించడానికి శాటిలైట్ మ్యాపింగ్ కి అనుగుణంగా,యుటిలిటీ మ్యాపింగ్ కోసం పట్టణ ప్రజలు ఇంటింటికి జిఐఎస్ సర్వే కోసమని వస్తున్న సచివాలయ సిబ్బందికి పూర్తి వివరాలను అందించి సహకరించాలనీ. పుర ప్రజలకు రెవెన్యూ ఆఫీసర్ పి. సుబ్బారావు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అర్.ఐ. గిరిబాబు. సచివాలయ అడ్మిన్ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు

# ప్రముఖ నేత్ర వైద్యుడు డాక్టర్ నల్లమోతు ప్రసాద్ రావు కన్నుమూత

అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణంలోని సుబ్బయ్య తోటలో ఉన్న రాయుడు కంటి ఆసుపత్రి అధినేత, ప్రముఖ నేత్ర వైద్యుడు డాక్టర్ నల్లమోతు ప్రసాద్ రావు కన్నుమూశారు. గత 40 సంవత్సరాలుగా ఆయన రాయుడు కంటి ఆసుపత్రిలో వేలాది మందికి వైద్య సేవలు అందించారు.



డాక్టర్ ప్రసాద్ రావు మృతి పట్ల చిలకలూరిపేట ఐఎంఏ (%×అ౦ఋఋఅ వీవసఅఋుశ్రీ ాాం౦శీఎఋఝఅశీఅ%) సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి వైద్య రంగానికి తీరని లోటని పేర్కొన్నారు.

# నూతన వస్త్ర బహుకరణ వేడుక కుశాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్





అక్షర విజేత జగ్గాపురం
యడ్లపాడు మండలం జగ్గాపురం వాస్తవ్యులు కొండ్రగుంట చలపతి రావు మనుమళ్ళ (దూళిపాళ్ల హరిబాబు కుమారులు) నూతన వస్త్ర బహుకరణ వేడుక జగ్గాపురం గ్రామంలోని పోపూరి వారి కళ్యాణ మండపము నందు జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై చిరంజీవులు విష్ణుసాయి, భువన సాయి లను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఈ వేడుకలో వారి వెంట ముద్దన రామయ్య ముద్దన అప్పారావు ముద్దన పున్నారావు పోపూరి వెంకటేశ్వర్లు కొండ్రగుంట చలపతిరావు, ముద్దన మధుసూదనరావు , దొప్పలపూడి హరిబాబు జాగర్లమూడి వీరప్రసాద్ పోపూరి అచ్యుత రామ కోటేశ్వరరావు తదితరులున్నారు

# చుంచులూరులో ఘనంగా శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారి తిరునాళ్లు మహోత్సవం



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : చుంచులూరు గ్రామంలో వెలసి వున్న శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ రకాల హోమాలు,పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో ఆచరించారు.అనంతరం పొంగళ్ల కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు.విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ తిరునాళ్ల కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.

# పులివెందుల, ఒంటిమిట్ట ఉపఎన్నికలో ప్రజల నమ్మకమే కూటమిఅభ్యర్థుల్ని గెలిపిస్తుంది :

- జగన్ పరిపాలనతో విసిగిపోయిన ప్రజలు ప్రశాంతతను...స్వేచ్ఛను కోరుకుంటున్నారు : ప్రత్తిపాటి.
- ప్రజలు సహనం కోల్పోతే జగన్.. వైసీపీ రాష్ట్రంలో ఒక్క నిమిషం కూడా మనుగడ సాగించలేవు : ప్రత్తిపాటి
- మంత్రి ఫరూక్.. శాప్ ఛైర్మన్ రవినాయుడుతో కలిసి ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రత్తిపాటి.







అక్షర విజేత చిలకలూరిపేట

గత ఐదేళ్ల జగన్ పాలనతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజానీకం.. ప్రస్తుతం కూటమిప్రభుత్వంలో ప్రశాంతంగా, సంతోషంగా ఉన్నారని మరలా జగన్ ను.. వైసీపీని నమ్మి తమస్వేచ్ఛను కోల్పోవడానికి వారు సిద్ధంగా లేరని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. ఉమ్మడి కడపజిల్లా ఒంటిమిట్ట, పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు ప్రత్తిపాటి మంత్రి ఫరూక్, శాప్ ఛైర్మన్ రవినాయుడుతో కలిసి ఒంటిమిట్టలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలో కూటమిపార్టీల విజయం నల్లేరుపై నడకేనని.. జగన్ మార్క్ అరాచకాలతో అల్లాడిపోతున్న పులివెందుల ప్రజానీకానికి అండగా నిలవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

కూటమిప్రభుత్వ ఏడాదిపాలనను చూసిన ప్రజలు మరో ప్రభుత్వం గురించి.. మరో నాయకుడి గురించి ఆలోచించే పరిస్థితి లేదన్న ప్రత్తిపాటి.. జగన్ ఐదేళ్ల పాలనతో స్వేచ్ఛా..సంతోషాలను కోల్పోయిన ప్రజలు నిత్యం భయభ్రాంతులతో జీవించారన్నారు. చంద్రబాబు నాయకత్వం.. అనుభవంతో రాష్ట్రంలో దేశంలో ఏ ప్రభుత్వం అమలుచేయని పథకాలు అందించడంపై ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ప్రత్తిపాటి చెప్పారు. తల్లికి వందనం.. ఉచిత గ్యాస్ సిలిండర్లతో పాటు త్వరలోనే ఉచిత బస్సుప్రయాణంతో చంద్రబాబు మహిళల మనసులు చూరగొన్నారని ప్రత్తిపాటి తెలిపారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చేపట్టిన పీ-4 పథకాన్ని అవహేళన చేస్తున్నవారు.. ఆ పథకం అమలై ఫలితాలు పేదలకు అందాక తలదించుకుంటారని ప్రత్తిపాటి చెప్పారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికలో ప్రజలు తప్పకుండా కూటమిఅభ్యర్థుల్నే గెలిపిస్తారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. పులివెందుల జడ్పీటీసీ గెలుపుకోసం జగన్ అక్రమాలు...అరాచకాలు..రౌడీయిజాన్ని నమ్ముకున్నాడని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలు సహనం కోల్పోతే జగన్ ..ఆయన పార్టీ ఒక్క నిమిషం కూడా రాష్ట్రంలో మనుగడ సాగించలేదని మాజీమంత్రి తేల్చిచెప్పారు

# వరలక్ష్మి ఫెర్టిలిటీ మెటర్నిటీ ఆసుపత్రిలో అమ్మ నాన్న పిలుపుకు చేరువకావటానికి చక్కటి పరిష్కారం

అక్షర విజేత చిలకలూరిపేట

వెద్య రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుంది. అందుబాటులోకి వస్తున్న అధునాతన వైద్య విధానాలతో రోగులకు వ్యాధి నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే అందుబాటులో వస్తున్న అధునాతన వైద్య సేవలను ఎప్పటికప్పుడు ఆకలింపు చేసుకొని మాతా,శిశువు ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చిలకలూరిపేటలోని వరలక్ష్మి ఫెర్టిలిటీ%డ% మెటర్నిటీ ఆసుపత్రి ప్రజల మన్ననలు పొందుతుంది. వైద్య చరిత్రలోనే అతి కిష్టమైన ఆరోగ్య సమస్యలకు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గరికపాటి వరలక్ష్మి తన వైద్య సేవల ద్వారా సమాధానం చెబుతున్నారు. సంక్లిష్ట శస్త్రచికిత్సలతో ఇప్పటికే అనేక మంది తల్లి, శిశువులను కాపాడుతున్న చరిత్ర డాక్టర్ గరికపాటి వరలక్ష్మికే దక్కుతుంది. వైద్య చరిత్రలో అతి కిష్టమైన శస్త్రచికిత్సలను అవలీలగా చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

అమ్మ అన్న పిలుపుకు చేరువవండి

మాతృత్వం అనేది ప్రతి మహిళకు ఒక వరం లాంటిది. కానీ నేడు అనేక కారణాలతో దంపతులు పిల్లలు లేని సమస్యతో సతమతమవుతూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఒకప్పుడు సంతానలేమి సమస్య ఏడుశాతం మంది దంపతుల్లో ఉండగా, ఇప్పుడు ఆ సమస్య దంపతుల్లో రెట్టింపు అయినట్లు నిపుణులు చెబుతున్నారు. ఈ సమస్యకు ఇప్పుడు పెద్ద నగరాలకు వెళ్ల అవసరం లేకుండా చిలకలూరిపేటలో అతి తక్కువ ఖర్చుతో వరలక్ష్మి ఫెర్టిలిటీ%డ% మెటర్నిటీ ఆసుపత్రి మధ్య తరగతి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. సంతానలేమి సమస్యలతో బాడపడుతున్నట్లయితే డాక్టర్ వరలక్ష్మిని సంప్రదించండి. అమ్మ అన్న పిలుపుకు చేరువవండి.

దంపతులు జీవనశైలిని మార్చుకోవాలి... డాక్టర్ వరలక్ష్మి, ఆసుపత్రి వైద్యురాలు

ఈ సందర్భంగా డాక్టర్ గరికపాటి వరలక్ష్మి మాట్లాడుతూ సంతానలేమి సమస్య ఉన్నవారు తమ జీవనశైలిని మార్చుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారం తీసుకుంటూ, వ్యాయామం వంటివి చేయాలని, లోపం ఎవరిలో ఉందో గుర్తించి, దానిని అధిగమించేందుకు ప్రయత్నించాలన్నారు. జీవితంలో ప్రతి జంటకు సంతానం ఒక కలని, అయితే దీని గురించి బయట చర్చించేందుకు, వైద్యులను సంప్రదించేందుకు అనేక మంది వెనకాడతారని తెలిపారు. . సమస్యను త్వరగా గుర్తిస్తే మెరుగైన




చికిత్స అందించడం ద్వారా తమ కలను నెరవేర్చుకోవచ్చుని, సంతాన లేమికి మహిళలు, పురుషుల్లో సమస్యలు ఉండవచ్చున్నారు. సంతాన లేమి సమస్యతో బాధపడే వారికి తమ ఆసుపత్రిలోనే అధునాతన పరీక్షలు, యంత్రాలు, చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు

# అలుపెరుగని అక్షర సేనాని డాక్టర్ డా.కె. శ్రీనివాస్

**- కే. ఎన్.జయమ్మ స్ఫూర్తి పురస్కారం ప్రదానం**

**-ఘనంగా పౌర సన్మానం**

**-పలమనేరుకు తరలివచ్చిన సాహితీప్రియులు**




పలమనేరు, ఆగస్టు 8 ) :

పత్రికా సంపాదకులుగా,సాహిత్య, సామాజిక విశ్లేషకుడిగా కె..శ్రీనివాస్ గారి సాహిత్య ప్రస్థానం ఎందరికో స్ఫూర్తిదాయకమని , ప్రముఖ సాహితీవేత్త ఆర్. ఎం.ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారుశుక్రవారం మధ్యాహ్నం ,పలమనేరు లయన్స్ క్లబ్ సమావేశ మందిరంలో, కె. ఎన్.జయమ్మ స్ఫూర్తి ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉమా మహేశ్వరరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ, శ్రీనివాస్ గారు నిజాన్ని నిర్భీతిగా అక్షరీకరించిన పాత్రికేయ శిఖరమని కొనియాడారు. ఆధిపత్య భావజాలాన్ని,దోపిడీ విధానాల్ని,సామాజిక అసమానతల్ని తన రచనల ద్వారా శ్రీనివాస్ గారు ఎండగట్టారని పేర్కొన్నారు. ఆయనొక శాంతియుత ధిక్కార స్వరమన్నారుపురస్కార గ్రహీత కె.శ్రీనివాస్ మాట్లాడుతూ, అమ్మకు మించిన సామాజిక సంస్కర్త ఎవరూ లేరన్నారు. జయమ్మ కుమారునిగా పలమనేరు బాలాజీ, ఏకలవ్య కాలనీ ఎరుకల కథల్లో తన తల్లి ఔన్నత్యాన్ని అక్షరీకరించి,ఆమెను చిరంజీవిగా నిలిపారన్నారు. తెలుగు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినా, సాహిత్య సాంస్కృతి అవిభాజ్యమన్నారు. పలమనేరు లాంటి మారుమూల పట్టణంలో సాహితీ సంస్థల క్రియాశీలత అన్ని ప్రాంతాల వారికి ప్రేరణ కలిగిస్తుందని అన్నారు. పలమనేరు ను ఇంటిపేరుగా నిలుపుకున్న బాలాజీ మూడున్నర దశాబ్దాలుగా చేస్తున్న సాహితీ సేవ ఆదర్శనీయమన్నారు. ప్రముఖ సాహితీవేత్తలు జి.వెంకట కృష్ణ, సుంకోజి దేవేంద్రాచారి, రాఘవ శర్మ, సహదేవనాయుడు, పేరూరు బాలసుబ్రమణ్యం,నెమిలేటి కిట్టన్న , బాబ్జీ, కొత్తపల్లి సురేష్, టి ఎస్ ఏ కృష్ణమూర్తి, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు తదితరులు ప్రసంగించారుకార్యక్రమంలో పలమనేరు బాలాజీ గండికోట వారిజ, నేతాజీ సంధ్యారాణి, డాక్టర్ పవిత్ర, భార్గవ డాక్టర్ ప్రణీత, పలమనేరు రచయితల సంఘం, శ్రీపురం సీతారామయ్య నాగమణి చారిటబుల్ ట్రస్ట్, మహతి ఫౌండేషన్ బైరెడ్డిపల్లి, గ్రామ సేవా సమితి, శివాడితెలుగు సాహిత్య సంస్కృతిక సమితి,జన విజ్ఞాన వేదిక, ఎ.పి. ఎన్జీవో అసోసియేషన్,పలమనేరు పరిరక్షణ సమితి, పలమనేరు ప్రకృతి మొదలైన సాహిత్య సంస్థలు, ప్రజా సంఘాలచే సంయుక్తంగా కె.శ్రీనివాస్ కు పౌర సన్మానం చేశారు. కె.శ్రీనివాస్ గారిని ఘనంగా సత్కరించి, 25వేల రూపాయల నగదు పురస్కారాన్ని పలమనేరు బాలాజి అందించారు.

యాక్ట్సు సంస్థ తరపున దశరథ రెడ్డి గారు 25వేల రూపాయల నగదు పురస్కారాన్ని డాక్టర్ కె. శ్రీనివాస్ గారికి అందించారు

# గణపవరంలో రోడ్డు ప్రమాదం, ముగ్గురికి తీవ్ర గాయాలు





అక్షర విజేత గణపవరం

మండలం గణపవరం గ్రామం వద్ద ఒంగోలు నుంచి గుంటూరు వెళ్తున్న కారు గణపవరం కొత్త బైపాస్ వద్ద అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి.వారు రెగ్యులర్ చెకప్ కోసం గుంటూరులోని ఒక ఆసుపత్రికి వెళు ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న హైవే అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను గుంటూరు వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు.

# నూతన వధూవరులు వాగ్దేవి - శశాంక్ లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణ వాస్తవ్యులు నర్రా కాళిదాసు మనుమరాలి వివాహం బొప్పూడి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి కళ్యాణ మండపం నందు జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై నూతన వధూవరులు వాగ్దేవి - శశాంక్ లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్‌లి ఈ వేడుకలో వారివెంట ఈవూరి సోంబాబు , నాగభైరు శ్రీనివాసరావు లి తదితరులున్నారు

# నూతన వధూవరులు వెంకట నవ్య - రామ్ గణేష్ రెడ్డి లను ఆశీర్వదించి ,శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ..



అక్షర విజేత పాత మాగులూరు

బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం పాత మాగులూరు గ్రామ వాస్తవ్యులు సంగటి శివారెడ్డి కుమార్తె వివాహం రంగారెడ్డిపాలెం గ్రామము లోని రంగారెడ్డి పాలెం కళ్యాణమండపం నందు జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై నూతన వధూవరులు వెంకట నవ్య - రామ్ గణేష్ రెడ్డి లను ఆశీర్వదించి ,శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ .

# అనేగుంట పంచాయతీ కార్యదర్శికి మెమో జారీ చేసిన జిల్లా అధికారి

జహీరాబాద్)

జహీరాబాద్ మండలం ఆనెగుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు రోడ్డును ఆక్రమించి ఇల్లును నిర్మిస్తున్న వ్యక్తి పై కంప్లైంట్ వచ్చిన దానికి చర్య నిమిత్తం జిల్లా పంచాయతీ అధికారి మెమో జారీ చేస్తూ మండల పంచాయతీ అధికారి ఇట్టి విషయములో 3 రోజులలో రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి సంగారెడ్డి జిల్లా ఆదేశిచడం జరిగింది.

# పేదల హక్కుల కోసం పోరాడిన పోరాట యోధుడు, పండగ సాయన్న

జహీరాబాద్:)

ఘనంగా పండగ సాయన్న ముదిరాజ్ జయంతి.యువ జర్నలిస్ట్ అనేగుంట శ్రీకాంత్ ముదిరాజ్. ఆద్వర్యంలో పట్టణం లోని రాకేష్ ముదిరాజ్ స్వగృహంలో పండగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులులు అర్పించారు. ఈ సందర్భంగా అనేగుంట శ్రీకాంత్ ముదిరాజ్, రాకేష్ ముదిరాజ్ మాట్లాడుతూ..... స్వేచ్ఛ స్వతంత్రం సమానత్వం కోసం పోరాడిన వీరుడు, అని అన్నారు.పెత్తందారి వ్యవస్థపై, ప్రజల కోసం పోరాడిన పోరాట యోధుడు అని గుర్తు చేసుకున్నారు. నిజాం నిరంకుశ పాలనలో ప్రజలను పొడుస్తూనా అధికారులను ప్రశ్నించిన నాయకుడు, అంతే కాకుండా బహుజన వర్గాల కోసం నిజ మించిన అస్తమించని సూర్యుడు, పేదల హక్కుల కోసం పోరాడిన పోరాట యోధుడు, ఒకే చేతితో 20 కిలోల గుండును విసిరేసే బలవంతుడు అన్నారు.అగ్ర వర్గాల కుట్రలు పన్ని నిజం సర్కార్ తో అంతం అందించిన నేటికి ఆయన చేసిన సేవలు మరవబోము అన్ని అన్నారు.తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న ముదిరాజ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఇవే మా ఘన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ ముదిరాజ్, రాకేష్ ముదిరాజ్,అంజన్న ముదిరాజ్,శివ కుమార్ రైతు సంఘం అధ్యక్షుడు బాలరాజ్, నర్సింలు. మల్లేష్ చిన్న. సిద్ధారెడ్డి. శ్రీధర్ రెడ్డి,మధు, చిట్టెంపల్లి బాలరాజ్,ప్రవీణ్ కుమార్,సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ నిజాంపేట్ మండల ప్రెసిడెంట్ గా బోయిని దుర్గయ్య నియామకం

నారాయణ ఖేడ్)
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ డివిజన్ కేంద్రాల్లోనీ కార్యాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ స్టేట్ చైర్మన్ అబ్దుల్ రహీం ఆదేశానుసారంగా శుక్రవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ కృష్ణ, జిల్లా చైర్మన్ రాజ్ కుమార్, జిల్లా చైర్మన్ అఖిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ మైనుద్దీన్ ఖురేషి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ నిజాంపేట్ మండల ప్రెసిడెంట్ గా నిజాంపేట్ మండల పరిధిలో మునిగపల్లి గ్రామానికి చెందిన బోయిని దుర్గయ్య కు నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జిల్లా ప్రెసిడెంట్ కృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ బైండ్ల క్రిష్ణ మాట్లాడుతూ... నిజాంపేట్ మండలము తోపాటు,ప్రతి గ్రామాల్లో మానవ హక్కుల పరిరక్షణ,విద్య, వైద్యం, బాలల హక్కుల పరిరక్షణ కోసం, ఆరోగ్యం, న్యాయం, రెవెన్యూ , రైతు,మహిళ సమస్యలపైన స్పందించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని , విద్యార్థులకు ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు.
నూతనంగా నియమకమైన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ నిజాంపేట్ మండల ప్రెసిడెంట్ బోయిని దుర్గయ్య మాట్లాడుతూ... నాకు ఈ అవకాశం ఇచ్చిన జిల్లా ప్రెసిడెంట్,జిల్లా చైర్మన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. నిజాంపేట్ మండల పరిధిలో మానవ హక్కుల పరిరక్షణ, మహిళ సమస్యల పై, ప్రజల,రైతుల, విద్యార్థుల, రెవెన్యూ, సమస్యల పైన పోరాడుతు నా వంతు కర్తవ్యంగా, బాధ్యతాయుతంగా,నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్



జస్టిస్ కమిషన్ యొక్క నియమాలను ఎల్లప్పుడూ నడుచుకుంటానని , నడుచుకొని సేవా దృక్పథంతో ముందుకు వెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది

# సీపీఐ నాయకులకు ఘన సన్మానం

నారాయణ ఖేడ్)



నారాయణ ఖేడ్ నియోజకవర్గం నుండి సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన ఆనంద్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన చిరంజీవి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైన అశోక్ లకు సన్మానించిన ఇండియన్ నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బాబు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నారాయణఖేడ్ ప్రజలకు సిపిఐ ఏఐటీయూసీ సేవలు మరిన్ని అందే విధంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజల పట్ల నిరంతరం పోరాటం చేస్తున్న నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బసవరాజ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# ఎంపీ సురేష్ శెట్కార్ జన్మదిన వేడుకల్లో ఝరాసంగం కాంగ్రెస్ శ్రేణులు

జహీరాబాద్)



పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ పుట్టినరోజు సందర్బంగా శుక్రవారం జహీరాబాద్ పార్లమెంట్ క్యాంపు ఆఫీస్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పటు చేసారు...కార్యక్రమములో ఝరాసంగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనుమంత్ రావు పాటిల్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్,శేఖర్ పాటిల్, శంకర్ పాటిల్,మాజీ సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, సంగ్రామం పాటిల్, కొల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దప్పూరు సంగమేష్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఝరాసంగం చింతలగట్టు శివరాజ్ పార్టీ పెద్దలు,నాయకులు,యుత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గోని కేక్ కట్టింగ్ చేసి ఒకరికొకరు కేకులు పెట్టుకుని వేడుక చేసుకున్నారు..



# న్యాల్కల్ మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే

న్యాల్కల్)
న్యాల్కల్ మండలం రాఘవపూర్ , చాల్కి, హుమ్నపూర్ గ్రామలలో పర్యటించి నాయకులతో , కార్యకర్తలతో మాట్లాడిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ,మండల పార్టీ అధ్యక్షులు రవీందర్. ఈ కార్యక్రమంలో అశోక్ పాటిల్ ,సుధాకర్ రెడ్డి , సుభాష్ రెడ్డి ,మల్లయ్య, కైరుద్దీన్ పటేల్,దత్త రెడ్డి ,అశోక్ ,రాజు ,శ్రీకాంత్ ,వీర్ శెట్టి ,అనిల్ ,ఫయాజ్ ,రమేష్,జీవన్ రెడ్డి ,వెంకట్ ,సిద్ద రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి ,మల్లయ్య, ప్రకాష్ ,సిద్దయ్య స్వామి , బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు....

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కంగ్టి మండల రెవిన్యూ అధికారికి వినతి



కంగ్టి )
కంగ్టి నుండి భీమ్రా గ్రామానికి వెళ్ళే రోడ్డులో బ్రిడ్జి నిర్మిస్తున్న కారణంగా అక్కడ చిన్న పాటి వర్షానికి బురద అవ్వడంతో ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని రెవెన్యూ అధికారి భాస్కర్ కు వినతిపత్రం అందించాడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూలి... భీంరా గ్రామానికి వెళ్లే మార్గంలో బ్రిడ్జి నిర్మిస్తున్న కారణంగా అక్కడ చిన్నపాటి వర్షానికి కూడా బురద ఎక్కువ కావడంతో ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా మారింది అన్నారు. ఆ రోడ్డు మార్గంలో వెళ్లే ప్రయాణికులు ఎన్నోసార్లు కాంట్రాక్టర్ ను విన్నవించుకున్న అక్కడి మట్టి తీసి సరి చేయడం జరుగుతుంది దాంతో బురద ఎక్కువ అవ్వడంతో వాహణా లు జరుతున్నావి దింతో వాహణాలు జరిపడితే ప్రజాల ప్రాణాలు కోల్పోయె పరిస్తితి ఉంది కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఆయన పైన చర్యలు తీసుకొని ప్రయాణికులకు ఇబ్బంది కాకుండా అక్కడ మొరం వెసి మొరం పైన కంకర వేసి రోడ్డు కొంతవరకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు దింతో ప్రమాదాలు కొంత జరకుండ ఉంటుందని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు సతీష్, సోపన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కోసం రైతులు ఉదయం నుండి సాయంత్రం వరకు పడిగాపులు



జహీరాబాద్)
జహీరాబాద్ మండలం లోని రైతు లు ఎరువుల కోసం రైతులు ఉదయం నుండి సాయంత్రం వరకు పడిగాపులు కస్తూ ఎదురు చూపులు చూశారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు ఒక రైతుకు రెండు బస్తాల ఎరువు ఇస్తే రైతులు పంటలు ఎలా పండిస్తారు,ఎరువుల కొరత లేదు అని చెప్పే అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులు దీనికి సమాధానం చెప్పాలి అని అనుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు కాంగ్రెస్ అధికారంలో ఉంది అప్పుడు కూడా ఎరువుల బస్తాల కోసం రైతులు పోలీస్ స్టేషన్ లో టోకెన్ తీసుకొని చెప్పులు క్యూ లైన్లో పెట్టి చిమ్మ చీకటిలో పక్కన నిద్రపోయే వారు ఇప్పుడు మళ్ళీ అవే పాత రోజులు గుర్తుకు వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# విజ్ఞానజ్యోతి మోడల్ స్కూల్ లో సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమము

ఝరాసంగం)



విజ్ఞానజ్యోతి మోడల్ స్కూల్ లో వారు సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .మండల కేంద్రమైన ఝరాసంఘం విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్లో వరలక్ష్మి వ్రతం సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో పూజలు నిర్వహించారు అదేవిధంగా రాఖీ పౌర్ణమి పండగ ముందస్తుగా వేడుకలను విద్యార్థిని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమములో పాఠశాల కరస్పాండెంట్ బి నాగన్న ప్రధానోపాధ్యాయులు శ్వేత ఉపాధ్యాయులు మల్లయ్య సాయికుమార్ పవన్ కుమార్ వి నాగజ్యోతి స్రవంతి ఈశ్వరమ్మ ప్రతిభ సుష్మిత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# వసూలుపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై ఏది...

## ట్యాక్స్ వసూలు చేస్తున్నందుకైనా కనీస సౌకర్యాలు కల్పించరా

జహీరాబాద్)



జహీరాబాద్ పట్టణం లో ప్రజలు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారని కాలనీలలో తీవ్ర దుర్గంధం వెదజల్లుతుంది అని, మహీంద్రా కాలనీతో పాటు ఆనుకొని ఉన్న కాలనీలో రోడ్లు లేక పెద్ద ఎత్తున ప్రజలు నడవడానికి కూడా వీలులేని పరిస్థితి ఏర్పడిందని ఉన్న మోరీలు కూడా క్లీన్ చేయకపోవడంతో దుర్గంధంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు మహిపాల్, వీరయ్య గౌడ్ ప్రభుత్వాన్ని అధికారం డిమాండ్ చేశారు. శు క్రవారం సీపీఎం బస్తీ బాటలో భాగంగా పట్టణంలోని వసుంధర నగర కాలనీ రాయల్ కాలనీ మహేంద్ర కాలనీ టీచర్స్ కాలనీ ఆనంద్ నగర్ కాలనీలలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రజలతో ప్రజానీకంతో మాట్లాడుతున్న సందర్భంగా మహిపాల్, వీరయ్య గౌడ్ లు మాట్లాడుతూ మున్సిపాలిటీ అధికారులు కేవలం టాక్స్ ల వసూలుపై పెట్టిన శ్రద్ధ కనీసం సౌకర్యాలు మురికి కాలువలు రోడ్లు నిర్మించడంలో కనీస సౌకర్యాలు కూడా కల్పించడంలో శ్రద్ధ చూపకపోవడం సరైనది కాదని తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు బాలరాజు సాయి గౌడ్, శ్రీకాంత్,కిరణ్, భార్గవ్, కోటి రెడ్డి, బస్వరాజు, తదితరులున్నారు.

# బదిలీపై వెళ్తున్న ఏ పీ ఎం కు ఘన సన్మానం

పుల్కల్)
పుల్కల్ మండలంలో గత పది సంవత్సరాలుగా ఐకెపి ఎపిఎంగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన శివలక్ష్మి ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఏపీఎంల బదిలీల్లో భాగంగా శివలక్ష్మి కంది మండలానికి బదిలీ కావడం జరిగింది పుల్కల్ మండలం నుండి రిలీఫ్ అవుతున్న సందర్భంగా మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో మండల సమైక్య పాలకవర్గం సభ్యులు సీసీలు అన్ని గ్రామ సంఘాల వివో ఏలు హాజరయ్యారు, అనంతరం బదిలీపై వెళుతున్న ఏపిఎం శివలక్ష్మి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఇక్కడ పని చేసి అక్క చెల్లెలుగా, అక్క తమ్ముళ్లుగా ఎంతో సంతోషంగా ఓ కుటుంబంల కలిసిమెలిసి ఉన్నామని ఈరోజు విడిపోతున్నందుకు నాకు చాలా బాధ కలిగించిందని ఇప్పటికే కాదు ఎక్కడ పోయినా మీరు చేసిన కృషిని మర్చిపోనని అందరూ ఒక కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉండాలని ఎప్పటికైనా బదిలీలు సర్వసాధారణమై నని అన్నారు,వట్పల్లి మండలం నుండి నూతన పుల్కల్ ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ కు సీసీలు మండల సమైక్య పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు ,ఈ కార్యక్రమంలో సీసీలు శ్రావణ్ కుమార్, చంద్రశేఖర్, వీరేశం, అనంతరం, అకౌంటెంట్ కల్పన, అన్ని గ్రామాల పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు,



# ఈ నెల 14న తడ్కాల్ కు పద్మ శ్రీ మంద కృష్ణ రాక

నాగలి గిద్ద)
ఖేడ్ నియోజకవర్గ న్యాయవాదులు, ఎమ్మార్పిఎస్ కన్వీనర్ అలిగే జీవన్ శుక్రవారం అంబేద్కర్ భవనంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000 పెంచాలని వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళా, నేత గీత,బీడీ కార్మికులకు,డయాలసిస్ రోగులకు హెచ్ఐవి రోగులకు రూ 4000, కండరాల క్షీణిత కలిగిన వారికీ 15000 ఇవ్వలని డిమాండ్ చేస్తూ ఈ నేల 14 వ తేదీ నాడు ఖేడ్ నియోజకవర్గ తడ్కాల్ దేవి ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 3:00 గంటలకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాబోతున్నారు కావున జహీరాబాద్, మరియు నారాయణాఖేడ్ నియోజకవర్గ ప్రజలు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున్న తరలి వచ్చి ఇట్టి కార్యక్రమన్ని విజయవంతం చేయగలరని కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమం నాగల్ గిద్ద మండలం అధ్యక్షులు సల్మాన్, శ్రీకాంత్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ )



ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప తాత ఎర్రోళ్ల యేసప్ప పంచాయతీ రాజ్ విశ్రాంత ఉద్యోగి బాగారెడ్డి పల్లి వాస్తవ్యులు మృతి చెందిన విషయం తెలుసుకున్న శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు వారి నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. ఎమ్మెల్యే తో పాటుగా సీనియర్ నాయకులు నామ రవికిరణ్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్,మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్, నాయకులు దీపక్ ,లవన్ ,సందీప్ ,దయ ప్రవీణ్ మెస్సీ ,మనోజ్ ,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.....

# గరిగశీనేపల్లిలో తల్లిపాల దినోత్సవ కార్యక్రమం.



కుప్పం, ఆగస్టు 08 ( కుప్పం రూరల్ మండలం ఎన్. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గరిగచేనేపల్లి గ్రామం లో తల్లిపాల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ, తల్లి ముర్రు పాలు బిడ్డ తొలి టీకా తల్లి పాలు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకి చాలా లాభాలు ఉన్నాయనన్నారు. బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి తో పాటు తల్లికి, బిడ్డకి మధ్య అనుబంధం ఉంటుందన్నారు. బిడ్డ కు మెదడు చురుకుదనం తో ఆరోగ్యంగా ఉంటారని, తల్లి కి రొమ్ము క్యాన్సర్ ముప్పు తగ్గుతుందనన్నారు.బిడ్డ బిడ్డకు ఎడమ కూడా ఉండచ్చు, తల్లి బిడ్డ ఇద్దరు ఆరోగ్యంగా ఉండచ్చు అని డాక్టర్ సుభాష్ రాజా తెలిపారు.ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది ముత్తుకుమార్, విష్ణు ప్రియ , శివగామి (ఆశ ) అంగన్వాడీ సూపెర్వైజర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్ ల ఏర్పాటు.

**- ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం.**



కుప్పం, ఆగస్టు 08 ( పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విప్, కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ కుప్పం టిడిపి ఇన్చార్జ్ పి.ఎస్. మునిరత్నం లు అన్నారు. కుప్పం నియోజకవర్గ కుప్పం రూరల్ మండల పరిధిలోని మల్లనూరు కేంద్రంలో అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. నిరుపేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ మేరకు, కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో అన్నా క్యాంటీన్ లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఒక్కో అన్న క్యాంటీన్ భవనాన్ని 66 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. అన్నా క్యాంటీన్ ల ద్వారా కేవలం నామమాత్రం ఐదు రూపాయలకే రుచికరమైన శుభ్రమైన ఆహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి పి.సి. సాంబశివం, కడా సలహా మండలి సభ్యులు రామచంద్ర, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ చంద్రశేఖర్, టీటీడీ బోర్డు నెంబర్ శాంతారామ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివకుమార్, యువత నాయకులు బిరుదనపల్లి సంతోష్ ,పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆక్రమణలకు గురైన కాలువలు
# రోడ్డుపైనే వర్షపు నీరు



రామకుప్పం ఆగస్టు 8 ( రహదారులకు ఇరువైపులానున్న కాలువలు ఆక్రమణలకు గురికావడంతో వర్షపు నీరు రోడ్డు మీద నిల్వ ఉండాల్సిన దుస్థితి నెలకొంది మండల పరిధిలోని వివిధ మార్గాలకు మరియు గ్రామాలకు వెళ్లే రహదారులు తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు ఈ రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలువలను రైతులు ఇతర ఆక్రమణదారులు ఆక్రమించుకోవడంతో వర్షపు నీరు కాలువలు ద్వారా చెరువులకు చేరడం లేదు దీంతో రోడ్డుమీదికి వర్షపు నీరు వచ్చి వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తోంది గత నాలుగు రోజులుగా మండలంలో కురుస్తున్న వర్షాలకు వర్షపు నీరు రోడ్డు మీద ఉండటం వల్ల పాదచారులకు వాహనదారులకు తీవ్ర ఆటంకం ఏర్పడింది సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుమీద నిల్వ ఉన్న పలుచోట్ల నీటిని చెరువులకు ప్రవహించే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉంది

## చిట్టతూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



తొట్టంబేడు ఆగస్టు 08 : శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం చిట్టతూరు గ్రామం అరుంధతివాడ,మాతమ్మ గుడి కూడలి నందు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీకాళహస్తి నియోజవర్గ ఇన్చార్జ్ ఇర్ల.రాజా ఆధ్వర్యంలోఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమము ఘనంగానిర్వహించారు.అనంతరం గ్రామంలోని ఎమ్మార్పీఎస్ నాయకులకు,కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు,కార్యకర్తలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ యువసేన అధ్యక్షులు మన్నేపల్లి ఈశ్వర్ మాదిగ, శ్రీకాళహస్తి ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు వెంకట ముని మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కృష్ణయ్య మాదిగ, మహేష్ మాదిగ, బాలరాజు మాదిగ,మోహన్ మాదిగ, మరియు చిట్టత్తూరు గ్రామం ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల అభ్యున్నతికి పాలకవర్గాలు కృషి చేయాలి.

**- ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్.**

కుప్పం,ఆగస్టు 08 ( ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పాలకవర్గాలు రైతుల అభ్యున్నతికి పాటుపడాలని ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం లు విజ్ఞప్తి చేశారు. కుప్పం సింగల్ విండో చైర్మన్ గా కృష్ణమూర్తి బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు భారీ ఊరేగింపు నిర్వహించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల సమర్పించారు. సింగల్ విండో కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం, పార్టీ విస్తరణ విభాగం నాయకులు సురేష్ బాబు, కె.కన్నన్,మాజీ ఎంపీపీ డాక్టర్ వి. వెంకటేష్, టిడిపి రాష్ట్ర నాయకులు గోపీనాథ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దామోదర్ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, రాష్ట్ర వన్య కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగం నాయకులు జాకీర్, కౌన్సిలర్ సోమశేఖర్, యువత నాయకులు సతీష్ మాజీ తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్ ర్ఆర్ రవి, గుడిపల్లి మాజీ ఎంపీపీ లు జిఎం రాజు, పీసీ సాంబశివం, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ.వి. రవి, కుప్పం రూరల్ టిడిపి అధ్యక్షులు ప్రేమ్ కుమార్ లువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డాక్టరేట్ అందుకున్న నాగరాజ్‌కు అభినందనల వెల్లువ.




కుప్పం,ఆగస్టు 08 : బీసీఎన్ విద్యాసంస్థల అధినేత, కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ బి.సి.నాగరాజ్ కు గౌరవ డాక్టరేట్ లభించడం వల్ల అభినందనలు వెల్లువెత్తుతోంది. కుప్పంలో ఇంజనీరింగ్ కాలేజ్ నర్సింగ్ కాలేజ్ డిగ్రీ కాలేజ్ ఎల్కేజీ టు పి జి వరకు వరకు పలు విద్యా సౌకర్యాలను కుప్పం ప్రాంతంలోని విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. విద్యాభరంగా సేవలు అందించడంతోపాటు పలు సేవా కార్యక్రమాలను సైతం చురుగ్గా నిర్వహిస్తున్నారు. బి.సి.ఎన్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో, ఎన్నెన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రధానంగా కరోనా సమయంలో ఎనలేని సేవలు అందించారు. ఎంతోమంది పేదలకు నిత్యవసర సరుకులు అందించారు. అంతేకాకుండా ఆక్సిజన్ సౌకర్యాలను కూడా ఎంతోమంది కరోనా రోగులకు అందించారు. వివిధ పాఠశాలలకు క్రీడా పరికరాలు ,ఫర్నిచర్ అందించారు. ప్రధానంగా పలు హాస్టళ్లకు మంచినీటి సౌకర్యం కోసం ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయించారు. విద్యాసంస్థలలో తరచూ పెద్ద పెద్ద కంపెనీలను రపించి జాబ్ మేళా లు నిర్వహిస్తూ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఈ క్రమంలో బీసీ నాగరాజుకు ప్యారిస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతూ అభినందనలు తెలుపుతున్నారు. బి.సి.ఎన్. విద్యాసంస్థల లోని అధ్యాపకులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు, సిబ్బంది, బీసీ నాగరాజు మిత్రులు, అభిమానులు ఆయనకు అభినందనలు తెలిపారు

# మానవత్వం చాటుకున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు.

**- కమిషనర్ స్పందనకు పలువురి అభినందనలు.**

కుప్పం,ఆగస్టు 08 ): కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తక్షణం స్పందించి మానవత్వం చాటుకున్న సంఘటన ఇది. వివరాలు ఇలా ఉన్నాయి. కుప్పం మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ కార్మికురాలు విధుల కోసం తన కుమారుడితో ద్విచక్ర వాహనంలో వెళ్ళింది. తల్లిని పనులు చేసే చోట వదిలి తిరిగి వెళు తున్న సమయంలో పాలిటెక్నిక్ చదువుతున్న మోహన్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆర్టీసీ బస్సు కింద పడగా మోహన్ను వెంటనే చికిత్స నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం, కుప్పం వైద్య కళాశాలకు తరలించారు. అంతేకాకుండా కమిషనర్ శ్రీనివాసరావు కాస్త ఆర్థిక సహాయం కూడా చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న పలువురు కుప్పం వాసులు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావును అభినందించారు.





# శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతంలో... ఈవో బాపిరెడ్డి దంపతులు

శ్రీకాళహస్తి ఆగస్టు 08 ( ): శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా దేవస్థానం ఈవో బాపిరెడ్డి ఆధ్వర్యంలో దేవస్థానం ప్రాంగణం నందు బ్రహ్మగుడి ఆవరణం లో సామూహిక వరలక్ష్మీ వ్రతంకార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో టి. బాపిరెడ్డి దంపతులు, ఉప కార్యనిర్వాహణాధికారి ఎన్ ర్ కృష్ణారెడ్డి దంపతులు, అధికారులు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బి.సి.ఎన్. విద్యాసంస్థల అధినేత నాగరాజ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం.

**-ప్యారిస్ యూనివర్సిటీచే డాక్టరేట్ ప్రధానం.**

**-డాక్టరేట్ అందుకున్న నాగరాజ్ కు పలువురి అభినందనలు.**

కుప్పం, ఆగస్టు 08 బి.సి.ఎన్. విద్యాసంస్థల అధినేత బీసీ నాగరాజ్ కు ప్యారిస్, థీమ్స్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ గౌరవ డాక్టర్ ను ప్రధానం చేసింది.కుప్పం నియోజకవర్గంలో విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంలో 25 సంవత్సరాల పాటు అహర్నిశం శ్రమిస్తూ, వేలాది మంది విద్యార్థుల జీవితాలను వెలుగులోకి తీసుకొచ్చిన బి.సి.ఎన్. విద్యాసంస్థల అధినేత బి.సి. నాగరాజ్ కు , ప్రపంచ ప్రసిద్ధ థేమ్స్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, ప్యారిస్ వారు గౌరవ డాక్టరేట్, బహుమతి ప్రదానం చేయడం ఎంతో హర్షదాయకం, గర్వకారణం.బి.సి. నాగరాజ్ కేవలం విద్యను అందించడం మాత్రమే కాకుండా, పేద, అణగారిన కుటుంబాల విద్యార్థులకు కూడా సాంకేతిక, వృత్తిపరమైన విద్యను అందించి, వారిని సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేశారు. ఆయన స్థాపించిన బి.సి.ఎన్. విద్యాసంస్థ ల్లో ఇంజనీరింగ్, డిగ్రీ, నర్సింగ్, జూనియర్ కళాశాల, స్కూల్ స్థాయిల్లో విద్యాసంస్థల నాణ్యతకు మారుపేరుగా నిలుస్తూ, ప్రతి విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం అందిస్తున్నాయి.విద్యారంగంలో ఉన్నత నైపుణ్యం, పరిపూర్ణత సాధించడానికి ఆయన తీసుకున్న కృషి, ఉన్నత విలువలు, సమాజం పట్ల ఆయనకున్న అంకితభావం అంతా ఈ గౌరవ డాక్టరేట్ అవార్డు రూపంలో అద్భుత గుర్తింపుగా నిలిచాయి.ఈ విద్యా విప్లవాన్ని గుర్తించిన థేమ్స్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, ప్యారిస్ వారు, బి.సి. నాగరాజ్ కు గౌరవ డాక్టరేట్ ను ప్రకటించి ఆయన విద్యా సేవలకు గౌరవం తెలిపారు.



ఈ గౌరవం కేవలం ఆయన వ్యక్తిగత విజయమే కాదు, బి.సి.ఎన్. విద్యాసంస్థల్లో విద్య తీసుకుంటున్న వేలాది మంది విద్యార్థుల, వారి కుటుంబాల గౌరవం, కుప్పం నియోజకవర్గ విద్యా రంగానికి లభించిన గొప్ప గౌరవం.బీసీ నాగరాజుకు అభినందనలు: కుప్పం కు చెందిన కుప్పం ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మరియు బీసీఎన్ విద్యాసంస్థల అధినేత అయిన బీసీ నాగరాజుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం కావడం పట్ల పలువురు వర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. బిసిఎన్ విద్యాసంస్థలలో ని అధ్యాపకులు, ప్రొఫెసర్లు, సిబ్బంది బీసీ నాగరాజు మిత్రులుజ్ అభిమానులు ఆయనకు అభినందనలు తెలిపారు. మున్ముందు బి.సి. నాగరాజు మరింత ఉన్నతికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# వెనుకబడిన వర్గాల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యం.

**- మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ గౌని వారి శ్రీనివాసులు.**

కుప్పం,ఆగస్టు 08 : రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని మాజీ శాసనమండలి సభ్యులు, మాజీ టీటీడీ బోర్డు సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో వెనుకబడిన వర్గాల వారి కోసం కూటమి ప్రభుత్వం ద్వారా ఎన్నో కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నది అన్నారు. రాష్ట్రంలోని దేవాలయాలలో పనిచేసే నాయి బ్రాహ్మణులకు వేతనాలను 25వేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. సెలూన్లకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందివ్వడం జరుగుతుందన్నారు. చేనేతలకు 200 యూనిట్ల నుండి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని గీత కార్మికులకు మద్యం షాపులలో బార్లలో 10 శాతం కేటాయింపు జరుగుతున్నదని అన్నారు. మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసే 217 జీవోను రద్దు చేయడం జరిగిందన్నారు, మోసకారులకు వేట నిషేధ సమయంలో 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందివ్వడం జరుగుతుందన్నారు. బీసీల అభివృద్ధి కోసం ఎన్నో ఎన్నెన్నో పథకాలను చేపట్టడం జరిగిందన్నారు. సోలార్ విద్యుదీకరణలో బీసీలకు మూడు కిలోవాట్లకు 98 వేల రూపాయలను సబ్సిడీగా ఇవ్వడం జరుగుతున్నదన్నారు. బీసీల గృహ నిర్మాణానికి అదనంగా 50 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బీసీల రక్షణ చట్టం కొరకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ల కొరకు అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. అర్హులైన అందరికీ నెలనెలా 4వేల రూపాయలు పింఛను ఇవ్వడం జరుగుతున్నది అన్నారు. పదవుల లో సైతం బీసీలకు పెద్దపీట వేయడం జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తూ ఉంది అన్నారు





## గుడ్లూరు ఎస్ సి కాలనీ 180,181 బూత్ లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.



గుడ్లూరు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశానుసారం మండల కేంద్రమైన గుడ్లూరు ఎస్ సి కాలనీలో బుధవారం డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం పనితీరు ఎలా ఉంది ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు , పువ్వాడి వేణు మేకపోతులు రాఘవయ్య,,దామా వెంకటేశ్వర్లు, గుర్రం ఆది నారాయణ, పోకూరి రమేష్, సాదినేని వీరబాబు,గద్దె సుందర్రావు, గద్దె కొండయ్య, గద్దె చిన్న సింగయ్య, గుండెమడుగుల బాబురావు ,గుండె మడుగుల సన్నీ, సన్నిపోగు దాని ,గుండె మడుగుల రవి, గుండె మడుగుల మహేష్ ,గుండెమడుగుల వెంకటేష్, గుండె మడుగుల చార్లెస్, గద్దె చిన్నయ్య, రాఘవేంద్ర, పెద్ద సింగయ్య, గద్దె రామలింగయ్య, గద్దె చిన్న, యెహోను, మోహన్ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పోలేరమ్మను దర్శించుకున్న కావలి ఎమ్మెల్యే



కావలి,

దగదర్తి మండలం తడకలూరు గ్రామంలోని శ్రీ పోలేరమ్మ అమ్మవారిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం రాత్రి దర్శించుకున్నారు. పోలేరమ్మ తల్లి 9వ వార్షికోత్సవ కార్యక్రమం తడకలూరు టీడీపీ నాయకుడు జలదంకి శ్రీహరి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిపాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవి కుమార్ చౌదరి, దగదర్తి మండల పార్టీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## కందుకూరు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వాసవి అమ్మవారికి సారె సమర్పణ

కందుకూరు, పట్టణంలోని పొట్టి శ్రీరాములు బజారు నందు ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవి అమ్మవారికి వాసవి వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా సారెను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్స్ ఆర్ సి కోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రావణ శుక్రవారం సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సారె ను సమర్పించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు, అనుగ్రహం అందరి పై ఉండాలని వాసవి వనిత క్లబ్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ నారాయణ సుకన్య, ట్రెజరర్ తటవర్తి బీబీ జానమ్మ,జెడ్. సి. కొత్తూరి నటరాజకుమారి, ఆర్.సి. కోట వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

కందుకూరు, : కందుకూరు పెద్ద బజారునంద ఉన్న శ్రీ



కోదండ రామాలయంలో ఉన్న శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయంనందు శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయ అర్చకులు అనిల్ స్వామి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీదేవి అమ్మవారిని చందనంతో, కరెన్సీ నోట్లతో కన్నుల పండుగగా అలంకరించారు. మద్దాలి సుబ్రహ్మణ్యం ధర్మపత్ని శశికళ వారి కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. అమ్మవారికి ఉదయం పంచామృతాభిషేకం, కుంకుమ పూజ నిర్వహించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ మహిళలకు శ్రావణ శుక్రవారం ఎంతో పవిత్రమైనదని శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం లో పాల్గొన్నా, శ్రీ లక్ష్మీదేవికి పూజలు నిర్వహించినా సకల శుభాలు జరుగుతాయని అన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మద్దాళి సుబ్రమణ్యం కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## కడియపులంకలో కరెన్సీ అమ్మవారు.

### - రూ. 31 లక్షలతో అమ్మవారి అలంకరణ.

కడియం, తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంకలో కొలువైన శ్రీ మునలమ్మ అమ్మవారు శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని ధనలక్ష్మి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు శ్రమించి రూ.31 లక్షలతో ఒక రూపాయి నాణెం నుండి 5 వందల రూపాయల నూతన కరెన్సీ నోట్లతో అమ్మవారిని ఆలయ ప్రాంగణాన్ని వివిధ ఆకృతులతో అలంకరించారు. తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు, వ్రతాలు ఆలయ ప్రధాన అర్చక స్వామి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజమండ్రి, కడియం, మండపేట ఆలమూరు మండలాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాల నుండి కరెన్సీ నోట్లతో అలంకరించిన ధనలక్ష్మి అమ్మవారిగా దర్శనమిచ్చిన శ్రీ మునలమ్మ అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పెద్దిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ ఆరున్నర దశాబ్దాల ఘన చరిత్ర కలిగిన అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లిగా ఈ ప్రాంత వాసులు కొలుస్తారని అన్నారు. గత 6 ఏళ్ళ క్రితం ఐదు లక్షలతో అలంకరణ ప్రారంభించి ఈ ఏడాది రూ. 31 లక్షలతో అలంకరణ నిర్వహించామని తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక హారతులుతో పాటు భక్తి పారవస్యంతో కూడిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నరు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## నాగులపల్లిని సత్కరించిన ఎమ్మెల్సీ సోము.



కడియం, : రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన కడియం మండలం కడియపులంక శ్రీ ఆంజనేయ అంతర్రాష్ట్ర పూల వర్తక సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగులపల్లి వీరబాబును రాజమండ్రి ఎమ్మెల్సీ సోము వీర్రాజు అభినందించి సత్కారం చేశారు. రైతులకు, పూల వర్తకులకు అన్నివేళలా అందుబాటులో ఉండి ఎంతో పేరు ప్రశిష్టతగల పూల మార్కెట్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు.

## శంకర తీర్ధం మరియు అపర కర్మ క్రతు భవనాన్ని ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే





కావలి,

కావలి పట్టణంలోని పాత శివాలయం వద్ద నూతనంగా నిర్మించిన శివశంకర తీర్థం మరియు అపర కర్మ క్రతు భవనాన్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అద్దె ఇళ్లలో ఉండే వ్యక్తులు చనిపోయినప్పుడు వారి మృతదేహాన్ని ఆ ఇంటి యజమాని ఆ ఇంటి వద్ద ఉంచడానికి లేకుండా చేసేవారని, వారికి సరైన ఒక వేదిక లేక పడుతున్న ఇబ్బందులు కూడా తాను గుర్తించి ఒక భవనాన్ని నిర్మిస్తానని ఎన్నికల ముందు హామీ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. తాను తలచిన కార్యం శివుని ఆజ్ఞతో ఎంతో మంది దాతల సహకారంతో ఈరోజు ఒక పెద్ద భవనం ఏర్పడటం జరిగిందని తెలిపారు. మృతదేహాన్ని ఉంచుకోవడం, కర్మ క్రతువులు నిర్వహించుకోవడం వంటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోయాయని అన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి సహకరించిన దాతలందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఇలాంటి మంచి కార్యక్రమాలు మున్ముందు మరెన్నో నిర్వహించి కావలి ప్రజలకు మేలు చేకూర్చాలని, ఇలాంటి కార్యక్రమాలకు తగిన సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. దాతలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు.

## సీఎంను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గ అభివృద్ధి పనుల పై చర్చ

కందుకూరు, :

శుక్రవారం ఉండవల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై చర్చించి, వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రధానంగా కందుకూరుకు ఉత్తర బైపాస్ రోడ్డు నిర్మాణం,గతంలో సీఎం కందుకూరు పర్యటన సందర్భంగా మున్సిపాలిటీకి కేటాయించిన 50 కోట్ల నిధులు మరియు వాటి అభివృద్ధి పనుల గురించి,గుడ్లూరు మండలం చినలాటరిపి వద్ద హార్టికల్చర్ కాలేజీకి శాశ్వత భవనాల కోసం నిధులు మంజూరు,వలేటివారిపాలెం నుంచి లింగసముద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని నాగేశ్వరరావు విన్నవించారు. ముఖ్యమంత్రి స్పందించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని నాగేశ్వరరావుకి హామీ ఇచ్చారు.



# కళ్యాణ మండపం ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### చాగొల్లు గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి



ఉలవపాడు,

ఉలవపాడు మండలం చాగొల్లు గ్రామంలో వడియరాజుల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ఉదయం ప్రారంభించారు.. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి గ్రామస్తులు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ముందుగా గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ కలిసి కల్యాణ మండపం నిర్మించుకోవటం



శుభపరిణామం అని తెలిపారు. చాగొల్లు గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాసులు, వర్ధినేని శ్రీనివాసులు, కడియాల సుబ్బారావు, రావి మహేష్, వల్లూరి కొండపనాయుడు, కారసాల అంకపనాయుడు, గుంజి వెంకటరమణమ్మ, కుంచాల శ్రీనివాసులు, తన్నీరు వెంకటరమణయ్య, ఉప్పుటూరి అంకారావు,





గుంజి సుబ్బారావు, తన్నీరు శ్రీనివాసులు, ఉప్పుటూరి వెంకటేశ్వర్లు మరియు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# వినాయక చవితి మండపాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి - సిఐ సత్యనారాయణ

రామసముద్రం:

రాబోయే వినాయక చవితి సందర్భంగా పందిరి, మండపాలు ఏర్పాటు చేసుకోదలచిన వారు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మదనపల్లి రూరల్ సీఐ సత్యనారాయణ, రామసముద్రం ఎస్సై రమేష్ బాబు తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు పోలీస్ స్టేషన్‌లలో ఇచ్చి వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు జత చేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ లేదా ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్థలాల్లో విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా సదరు ప్రైవేటు స్థలమైతే స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తీసుకోవడంతోపాటు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి పందిళు ్లు, మండపాలు వద్ద ఇసుక, నీళ్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల్లో దీపారాధనల వలన అగ్నిప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు తీసుకుంటూ ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలని కోరారు. విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం, విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలని పేర్కొన్నారు. పెద్ద శబ్ధాలతో లౌడ్ స్పీకర్లను వినియోగించకూడదన్నారు. భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండాలని స్పష్టం చేశారు. పందిళ్లు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదని, బ్యానర్లు కాని, ఫ్లెక్సీలు గాని రోడ్డుపైన ప్రజల రాకపోకలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదని పేర్కొన్నారు. ఊరేగింపు సమయంలో మందుగుండు సామగ్రిని పేల్చరాదని, పందిళ్ల వద్ద అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు ఏర్పాటు చేయకుండా కమిటీ వహించాలని పేర్కొన్నారు. నిమజ్జన ఊరేగింపునకు అనుమతించిన సమయం, నిమజ్జనకు కేటాయించిన ప్రదేశం, ఊరేగింపునకు కేటాయించిన మార్గం తదితర నిబంధనలు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. నిమజ్జనానికి వెళ్లే వాహనంపై మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు లేదా మైనర్‌లు ఉండరాదని, వెలుతురు వుండగానే నిమజ్జన ప్రదేశానికి వెళ్లాలని, ఊరేగింపు సమయంలో ట్రాఫిక్




ఇబ్బంది కలుగకుండా రద్దీని నివారించేందుకు, భద్రత కోసం తగినంత మందిని అ ఏరియా ఉత్సవ కమిటీ నిర్వాహ కులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిమజ్జనానికి చిన్న పిల్లలను, మద్యం సేవించిన వారిని తీసుకెళ్లరాదని, శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీఐ. సత్యనారాయణ, ఎస్సై డి. రమేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.



# బోయకొండ గంగమ్మ ఆలయంలో రాహుకాల అభిషేక విశేష పూజలు



చౌడేపల్లి

శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో అభిషేక విశేష పూజలు నిర్వహించారు శ్రావణమాసం శుక్రవారం ఆలయంలో పలు కార్యక్రమాలు జరిగాయి ఉదయాన్నే అమ్మవారికి వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు రాహుకాల సమయంలో దంపతుల సమక్షం నందు విశేష అభిషేకాలు చేశారు చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అమ్మవారి సేవలో పాల్గొన్నారు పాత కళ్యాణ కట్ట వద్ద అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు

# భక్తులకుకార్పొరేటర్ సేవలు.

## -వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు చెప్పినచెక్క అహల్య.



మనుబోలు. నెల్లూరు టౌన్ 28 డివిజన్లోని దుర్గామెట్టలో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు గుడిలో నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించి తీర్థప్రసాదాలు, తాంబూలం ఇచ్చిన డివిజన్ కార్పొరేటర్ చెక్క అహల్య సాయి సునీల్. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి దగ్గరుండి రాజరాజేశ్వరి అమ్మవారి దర్శనం చేయించారు



# వరుడికి బహుమతి అందజేస్తున్న... మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం

తొట్టం బేడు అగస్ట్ 08 = శ్రీకాళహస్తి నియోజకవర్గంతొట్టంబేడు మండలం రౌతు సురమాల కొప్పుల వెంకటయ్య కుమారుడు వంశీ, కి వివాహం సందర్భంగా, అదేవిధంగా లింగమ నాయుడు పల్లి గ్రామానికి చెందిన కొప్పుల విక్రం వివాహానికి మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం, సర్పంచ్ నాగేంద్ర, హాజరై, పెళ్ళి కుమారుని దీవించి, బహుమతి అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల నాయకులు పాల్గొన్నారు.

# దుర్గాంబ దేవస్థానము దసరా బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



చిత్తూరు ఆగస్టు 8( చిత్తూరులోని గిరింపేట దుర్గమ్మ తల్లిని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ శు క్రవారం దర్శించుకున్నారు. దేవస్థాన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు.ఎమ్మెల్యే అమ్మవారిని,స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీదుర్గాంబ దేవస్థానము దసరా బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, గురజాల జీవన్, అట్లూరి శ్రీనివాసులు, ఇతర నాయకులు, దేవస్థానం కమిటీ సభ్యులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# కాణిపాకం వరసిద్ధిని సేవలో రాష్ట్రహైకోర్టున్యాయమూర్తులు జస్టిస్ గోపాల కృష్ణారావు.తుహిన్ కుమార్





కాణిపాకం ఆగస్టు 8( ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ గోపాల కృష్ణారావు. తుహిన్ కుమార్ కుటుంబ సమేతంగా కానిపాకం వరసిద్ధి వినాయక స్వామిని శుక్రవారం దర్శించుకున్నారు.వీరికి స్వామివారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రం తో ఆశీర్వదించివేద పండితులచే స్వామివారిచిత్రపటాన్ని అందించిన ఈవో పెంచల కిషోర్ అందించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ కృష్ణారెడ్డి. సూపర్డెంట్ వాసు. ఎస్సై నర్సింహులు. టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు. ఐరాల తాసిల్దార్ లోకేశ్వరి. కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



పూతలపట్టు ఆగస్టు 8( పూతలపట్టు మండలంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించి విజయ స్వామి వరలక్ష్మీ వ్రత మహత్యం గురించి మహిళలకు వివరించారు. వ్రతం అనంతరం తీర్థప్రసాదాలు అందించారు

# ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కిరాఖీ కట్టిన తెదేపా మహిళలు.



చిత్తూరు ఆగస్టు 8( ) రాఖీ పండుగ పురస్కరించుకొని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కి అన్నాచెల్లెళ్లు,అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకరాఖీ పౌర్ణమి పురస్కరించుకొని తెదేపా మహిళా నాయకులు ఎమ్మెల్యే రాఖీ కట్టారు. శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహంలో దీపం వెలిగించి రాఖీ కట్టి మిఠాయిలు పంచిపెట్టి ఆశీర్వదించారు.

# మల్లయ్య కొండ మల్లన్నకు వెండి చెంబు, ఇత్తడి త్రిసూలం బహుకరణ





తంబళ్లపల్లి- ఆగస్టు 08:తంబళ్లపల్లెకు సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లయ్యకొండ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి దాత వెండి చెంబు, ఇత్తడి త్రిసూలం బహూకరించారు.పెద్దతిప్ప సముద్రం మండలం రంగసముద్రం గ్రామానికి చెందిన శ్రీనివాసాచారి,నాగరత్నమ్మ దంపతులు శుక్రవారం కుటుంబ సభ్యులతో కలసి శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.అనంతరం రూ. 15,855 విలువ చేసే 149గ్రాముల అభిషేకం చెంబు, రూ.1500 విలువ గల ఇత్తడి త్రిసూలాన్ని ఆలయ పూజారికి అందజేశారు. ఆలయ సిబ్బంది, అర్చకులు దాత కుటుంబ సభ్యులకు స్వామి వారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి వారి పేరిట పూజలు అభిషేకాలు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసారు.ఆలయ ఈఓ మునిరాజ,రికార్డు అసిస్టెంట్ కొండ కిట్ట, భక్తులు దాతల దాతృత్వాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు అంబరీశ్ ఆచారి,సరస్వతి,అశోక్ కుమార్, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి కుమారుడు తరపున పుస్తి వితరణ...

## ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,

తొట్టంబేడు ఆగస్టు 08 ( మండలం లోని రౌతు సూరమాల గ్రామం కొప్పుల వెంకటయ్య కుమారుడు వంశీ వివాహ సందర్భంగా వారికి ఉమ్మడి జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి ఉన్న వాసుదేవ నాయుడు కుటుంబ సభ్యులకు పుస్తి వితరణ చేశారు, ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం, సర్పంచ్ నాగేంద్ర, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాణిపాకంలోభక్తిశ్రద్ధలతోవరలక్ష్మి వ్రతం





కాణిపాకం ఆగస్టు 8( ) కాణిపాకం దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజ స్వామి వారి ఆలయం నందు శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించడం జరిగింది, తరువాత స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నకుటోత్సవం నిర్వహించి భక్తులకు అన్నదానం వితరణ నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా శ్రీ వరదరాజు స్వామి వారి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస ఆచార్యులు నిర్వహిస్తారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, సూపర్డెంట్ వాసు, తదితరులు పాల్గొన్నారు.